మా ఆయన క్యాంప్ నుండి తిరిగొచ్చేస్తే నే

హత్య చెయ్యబడతాను!! మ్యూర్

o o o

"సౌందర్యా! నిజం చెప్పాలంటే న... అసలు సిసలైన సౌందర్యానికి ప్రతి రూపాని...!" అంటూండేది ఎప్పుడూ నాతో నా ఫ్రె... సుజాత.

ఇంట్లో మాఅమ్మ "మా సౌందర్య కుంద... బొమ్మ, కానీ కట్నం పొయ్యకుండా ... లాంటి సంబంధం కాళ్ళ దగ్గర కొచ్చి... తుంది" అంటూండేది ఇరుగు పొరుగు వాళ్ళ...

మా క్లాస్‌మేట్స్‌లో చాలా మంది బో... నా అందాన్ని గూర్చి అందంగా, గొప... కామెంట్ చేసే వాళ్ళు.

ఐతే నాలాంటి అందగత్తెలు మధ్య తర... కుటుంబంలో పుట్టడమే ఒక ఘోరమైన శా...!

మా నాన్న సెకండరీ స్కూలు ... మాస్టారుగా పనిచేసే వారు. కేవలం ఆ... తెచ్చే జీతపు రాళ్ళే మా కుటుంబానికి ... నాధారం. మా యింటికి నేనే పెద్ద దా... నాకు యిద్దరు చెల్లెళ్ళు. ఇద్దరు తమ్ముళ్ళూ...

నాతో ఎప్పుడు, ఎందుకు, ఎలా కలిగా... గానీ రెండు గాఢమైన కోరికలు! ఒకటే... డాక్టర్‌ని కావాలి. రెండోదేమో సినీ హీ... ధర్మేంద్ర లాంటి అందగాణ్ణి, బాగా ధనవం... భర్తగా పొందాలి.

నా పద్దెనిమిదో యేట-ఇంటర్ పాసయ... నా పెళ్ళి జరిగింది. సర్వ సాధారణంగా... మామూలుగా. దాంతో నా కోరికలకి ... సమాధి కట్టబడింది.

నా భర్త పేరు సుధాకర్ రావు. ఆయ... సుమారు ముప్ఫయ్యేళ్ళు. పల్లగా, సన్న... పొడుగ్గా ఉంటారు. ఓ ప్రయివేట్ కంపె... సేల్స్‌రిప్రజెంటేటివ్‌గా పనిచేస్తున్నారు. నె... దాదాపు యిరవైరోజులు క్యాంప్ కెళ్తుంటా...

రెండు సంవత్సరాల దాంపత్య జీ... తరువాత మాకో బాబు పుట్టాడు. వాడి ... సుధీర్. అచ్చం నాలాగే అందంగా, ము... ఉంటాడు.

వాడికి అయిదేళ్ళు నిండగానే "ఇం... మిడియమ్ స్కూల్లో చేర్పించాం.

సుధీర్ పక్కా వాగుడుకాయ అయ్యా... వాడిప్పుడు ఫోర్త్‌క్లాస్ చదువుకుంటున్నా...

వాళ్ళ నాన్న అంటే వాడికి పల్లమ... అభిమానం. ప్రేమా!

తండ్రి క్యాంప్ నుండి తిరిగొచ్చినా... సుధీర్ ఎంతో సంబరంగా వాళ్ళ స్కూ... జరిగిన వింతలు, విశేషాలు అన్నీ పూసగ... నట్టు ముద్దుముద్దుగా తండ్రితో చెప్పేవా... ఆయన శ్రద్ధగా వినటమేగాక ఎంకరేజిం... మాట్లాడేవాడు. ఇంట్లో వాడేదైనా తప్పు... నేను తిట్టేదాన్ని, ఒక్కోసారి కొట్టేదాన్ని, ... కూడా వాడు తండ్రితో ఏడుపు మొహం ... చెప్పుకొనేవాడు ఆయన సీరియస్‌గా పోజు...

# సౌందర్య పడెల రేఖలు

"మమ్మీ చాలా చెడ్డదిరా. మరోసారి ... మైనా అంటే చెప్పు మమ్మీని బెత్తం ... కొట్టేస్తాను, ఓ. కే?" అనే వాడు ... వాడు బోలెడంత సంబరపడిపోయి "...లే! భలే! మై. డాడీ. ఈజ్. ఎ. గుడ్. ...డీ!" అంటూ చప్పట్లు కొట్టేవాడు.

మీకో విషయం బ్లంట్‌గా చెప్పాలి.

నాకు సెక్స్ పిచ్చి ఎక్కువే!

మా ఆయన ఎప్పుడూ క్యాంపులంటూ వెళ్తే నాకు పిచ్చెక్కినట్టుండేది! బాబు స్కూల్ కెళ్ళిపోతే ఒక్కదాన్నీ యింట్లో బిక్కుబిక్కుమంటూ కూర్చునేదాన్ని - ఒంటరి తనం. లోన్లీనెస్.... టెరిబుల్ ఇన్‌సికూరిటీస్.

టైమ్ పాస్ కోసం నవలలు చదవటం అల వాటు చేసుకొన్నాను. కానీ ఆ నావెల్స్‌లో వచ్చే హీరోహీరోయిన్లు-వాళ్ళ లవ్-రొమాన్స్ చదువుతూంటే నామనసు తియ్యగా మూలిగేది.

ఇలా నేను మానసికంగా, శారీరకంగా చిత్రవధ అనుభవిస్తున్న టైమ్‌లో ఓ ఫైన్ మార్నింగ్ నాకు ప్రభాకర్‌తో పరిచయ మయింది.

ప్రభాకర్ బ్రహ్మచారి ఎఱ్ఱగా, దృఢంగా ఉంటాడు. పాతికేళ్ళుండొచ్చు. సూటిగా చూస్తే కళ్ళు, ఎవరినైనా యిట్టేఆకర్షిస్తాడు, ప్రభాకర్ మంచి మాటకారి. ఎమ్మెస్సీ పాసయ్యాడు. ప్రస్తుతం ఉద్యోగాన్వేషణలో ఉన్నాడు.


అతని రూమ్ సరిగ్గా మా యింటి కెదురుగా ఉంటుంది. ప్రతి రోజూ ఉదయం న్యూస్ పేపర్ చూడటం కోసం మాయింటి కొచ్చేవాడు. టిఫిన్ పెట్టేదాన్ని, కాఫీ యిచ్చేదాన్ని-మొహమాట పడకుండా తీసుకునేవాడు. కొద్ది సేపు ఏదో మాట్లాడేసి వెళ్ళిపోయే వాడు.

అతని సాన్నిధ్యంలో నాకు టైమ్ అద్భుతంగా గడిచిపోతుండేది.

ప్రభాకర్ నాకు యుగ యుగాల నుంచీ నేను నిరీక్షిస్తున్న పూర్ణ పురుషుడిలా అగుపించే వాడు.

హీమాన్‌లా కనిపించేవాడు.

అతడు నా ఎదుటి నుంచి నిష్క్రమించగానే తిరిగి ఒంటరి తనం, దిగులు నన్ను చుట్టు ముట్టి బాధించేవి.



## ఇంతి

నీ శరీరపు ప్రతి కదలికా
ముద్రలు వేసి
రూపాయల్ని కురిపించుకుంటారు
నువ్వు ఎరవి

నిన్ను మైనంలా కరిగించి
విగళత్ శక్తితో
మితిలేని శిశు రూపాలను
నీక్షీరాన్ని, రక్తాన్ని పిండి
రూపొందిస్తారు
నువ్వు మరవి

శాసించగల ప్రకృతివైన నీవు
వీరిచే నిర్మించబడ్డ
ఏవేవోరాతిశాసనాలను సైతం
వీపునమోసుకు బ్రతుకుతున్నావు
నువ్వక్షమవి

నిన్ను వీళ్లరాత్రినిచేసి
నీముఖాన్ని చందమామ అన్నారు
అమృతాన్నికొల్లగొట్టి
మచ్చ నీకు మిగిల్చి వెళ్తారు
నువ్వు రమవి

ఎంతకాలం ఇంతీ
నువ్వు బుద్ధుడివి కాదు
ఏబోధివృక్షాల కిందనో
ఉండదు నీజ్ఞానోదయం

కళ్ళకాటుకతో
ఇంకాజీవితాన్ని నిర్వచించుకోకు
గొంతుచీల్చే ఎరగా
పొరలుచీల్చేమరగా
తిరగబడే క్షమగా
శక్తిరూపి రమగా
ఈ అపరిమితసమస్యా చీకటిరాత్రుల
గుండెల్లో
నీ ఆలోచనానేత్రాల
చూపులచురకత్తులు గుచ్చుకున్నప్పుడు
తూర్పురక్తసిక్తం అవుతుంది
రక్తగర్భాన్నుండి
నీ పునర్జననం సంభవిస్తుంది.
నీ మహోన్నతగమ్యానికి
ఆకాశంనుదుట
అరుణబింబం వీరతిలకమౌతుంది.
జాతి భద్రతకు
ప్రకృతిగౌరవానికి
అందరిని
నియంత్రించి వియోగిస్తుంది.

సు ా మ

కొద్ది రోజుల్లో మా పరిచయం స్నేహంగా మారి, మేమిద్దరం అతి సన్నిహితులమై పోయాం! ప్రభాకర్ ఏవో జోక్స్ వేసి నన్ను పొట్ట చెక్కలయ్యేటట్టు నవ్వించేవాడు. నేనతన్ని మాటలలో చేష్టల్తో కవ్వించటం ప్రారంభించాను.

ప్రభాకర్ నుంచి పాజిటివ్ రెస్పాన్సే వస్తూండేది. కానీ చొరవ తీసుకోను జంకేవాడు. డేరింగ్‌గా, డేషింగ్‌గా వుండే నా చర్యల్ని చూసి కంగారుపడి "మళ్ళీ కలుస్తాను" అని చెప్పి వెళ్ళిపోయేవాడు. అతనిలోని ఆ పిరికితనం, ఆ తడబాటు చూసి నాలో విపరీతమైన కసి, కోపం వెల్లుబికేవి. "ఇతను మనిషా? రాయా? ఆలోచిస్తూ ఉండిపోయే దాన్ని - ఒక్కోసారి పట్టలేని ఆవేశం వచ్చి పిచ్చిగా తల గోడకేసి కొట్టుకునే దాన్ని.

రాత్రి పదిగంటలకి హఠాత్తుగా కరెంటు పోయింది.

నేను కాలు గాలిన పిల్లిలా హాల్లో అటు యిటూ పచార్లు చేస్తున్నాను.

అంతలో తలుపు చప్పుడైంది. "మా ఆయనేమో!" అనుకుంటూ లోపల నుండి వెళ్ళి తలుపులు తెరిచాను.

ఎదురుగా ప్రభాకర్!

"లోపలికి రండి" అన్నాను పక్కకి తొలగుతూ వచ్చాడు.

"అబ్బే రూమ్ కెళ్ళిపోతాను, ఓ కొవ్వొత్తి యిస్తారేమోనని వచ్చాను మీ ఇంట్లోనూ లేనట్టున్నాయి."

"మిమ్మల్నెవరూ యిక్కడుండి పొమ్మనటంలేదు గానీ మీరు మ్యాచెస్ వెలిగించండి" అన్నాను. అగ్గిపెట్టె వెలిగించాడు ప్రభాకర్ మారు మాట్లాడకుండా.

"కొంచెం అలా నా గదిలో కేండిల్ పెట్టండి, బాబుదగ్గర కెళ్ళి వస్తాను ప్లీజ్" అని లోపలి కెళ్ళాను. ప్రభాకర్ నా గదిలోనే కేండిల్ పెడుతున్నాడు — నే చూసేసరికి బాబు నిద్రలోకి జారాడు — ఉత్తక్షణం ప్రభాకర్ ముందు నుంచున్నాను నేను -

అతను మసక వెలుతురులో చిన్న షాక్ తిండం నే గమనించాను - అతని భుజంమీద చెయ్యివేసి అతనిమీద వాలిపోయాను - అంతే .... మరో నిముషం —

నేను- ప్రభాకర్, చీకట్లో ఘోరంగా అలిసిపోయాము, శరీరాల్తో మాట్లాడుతున్నాము. ఉన్నట్టుండి లైటు వెలిగింది! గదినిండా వెలుగు పరుచుకుంది!

నా గుండె గుభిల్లుమంది. లేచి కూర్చున్నాం, అఘాటుగా.

విస్తుపోయి నిలుచున్న సుధీర్!

నేను గబుక్కున కిందికి దూకి, గబగబా ఒంటికి చీరచుట్టబెట్టుకొన్నాను.

సుధీర్ ఏదో చెప్పాలని నోరు తెరిచాడు. కానీ ఏమీ మాట్లాడకుండానే మా యిద్దరికేసి చూసి, గిరుక్కున వెనుదిరిగి వెళ్ళిపోయాడు.

నా నెత్తిమీద ఎవరో సుత్తెతో కొట్టినట్టు నా గుండెలో గునపం గుచ్చినట్టు ఫీలయ్యాను.

పక్కనే ఉన్న కుర్చీలో కూలబడిపోయాను నీరసంగా,

ప్రభాకర్ బట్టలు తొడుక్కుని బైటకెళ్ళిపోయాడు, మౌనంగా.

నే నిప్పుడేం చెయ్యాలి? బాబూ నా పాపకృత్యాన్ని కళ్ళారా చూసేడు, వాడసలే వాగుడుకాయ. వాడినోట్లో ఏ విషయమూ దాగదు. రేపీపాటికి వాళ్ళ నాన్నగారు వచ్చేస్తారు, వీడు తను చూసిందంతా తండ్రితో చెప్పేస్తాడు. అప్పుడు.... అప్పుడు .... అసలే అనుమానపు మనిషయిన ఆయన....ముక్కోపి ఆయన .... నన్ను ఓహ్! ఊహించుకోడానికే భయం వేస్తుంది! హిస్టీరియా పేషంటులా వణికిపోయాను.

ఆలోచనలు .... ఆలోచనలు సొరచేపల్లా నా మెదడుని తినేశాయి. మరికొన్ని గంటలకి అంతా తెల్లారిపోయింది - ఆయన రావటానికి కొన్ని గంటలే పట్టవచ్చునేమో!

లేచి లోపలికి నడిచాను,

సుధీర్ దగ్గరికొచ్చి నిల్చున్నాడు భయం భయంగా. కొంచెం నేపటికి పాలు కలిపి ఇచ్చాను.....వాడు పాలుతాగేడు.... అంతే! కొద్దిసేపట్లో బాబు శవంగా మారేడు.!

క్షమించండి సార్! ఈ ప్రపంచంలోం చాలామంది మనుషుల్లాగే నేనూ హంతకురాలి నిస్తునే!!